క్లుప్తంగా

అశ్వవాహనంపై కోదండరాముడు



అశ్వవాహనంపై సీతా సమేత కోదండరామస్వామి

సంగం: హనుమాన్ జన్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సంగం మండలంలోని శ్రీరామచంద్రాపురంలో సీతా సమేత కోదండ రామస్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. గ్రామోత్సవంలో స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు.

చందనాలంకారంలో ఆంజనేయుడు



ముత్తుకూరు : ముత్తుకూరు మండల కేంద్రంలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వాయు పుత్రుడు చందన అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చాడు. విద్యుద్దీపాల తోరణాలతో దేదీప్యమానంగా అలంకరించిన ఆలయంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పరాంకుశం శ్రీనివాసాచార్యులు–కృష్ణవేణి దంపతులు ఉభయకర్తగా వ్యవహరించారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు



విశేషాలంకరణలో ఆంజనేయస్వామి

పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి అర్చకులు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ గావించారు.

కసుమూరులో ట్రాఫిక్ సమస్యలు



రోడ్డుపైనే అడ్డంగా నిలిపిన ఆటోలు

వెంకటాచలం : మండలంలోని కసుమూరు గ్రామంలో ట్రాఫిక్ సమస్యతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన మస్తాన్‌వలీ దర్గా కసుమూరులో ఉంది. దర్గాకు వెళ్లే ద్వారం వద్ద ఆటోలు రోడ్డుపైనే అడ్డంగా నిలుపుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఆటో నిర్వాహకులు ఎక్కువ సేపు రోడ్డుపైనే నిలిపి ప్రయాణికులను ఆటో ఎక్కించుకునేందుకు వేచి ఉంటున్నారు. దీనివల్ల ట్రాఫిక్ నిలిచిపోయి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలువురు ప్రయాణికులు రోడ్డుపైనే ఆటోలు అడ్డంగా నిలిపితే ఎలా అని ప్రశ్నిస్తుండగా ఆటో డ్రైవర్లు గొడవలకు దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని కసుమూరు దర్గా వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా పరిష్కరించాలని కోరుతున్నారు.

భూసారం పెంచేలా అడుగులు

మందకాపునకు వేసవి అనుకూలం

- మేకలు, గొర్రెల ఎరువులే భూమికి బలం
- జీవాల పోషకులకు జీవనాధారం



రైతు పొలంలో గొర్రెలు, మేకల మంద

సీతారామపురం: మోతాదుకు మించి రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగంతో భూసారం తగ్గిపోతోంది. ఇలాంటి చర్యలు భవిష్యత్ తరాలకు ప్రతికూలంగా మారుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆ శాఖ అధికారులు పలు సందర్భాల్లో రైతులకు అవగాహన కల్పిస్తూ వస్తున్నారు. దీంతో రైతుల ఆలోచనా విధానంలో మార్పు వస్తోంది. పాత పద్ధతుల్లోనే భూసారం పెంచేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందులో ప్రధానమైనవి గొర్రెలు, మేకలను పొలాల్లో మేపడం, చెరువు పూడిక మట్టిని పొలాల్లో తోలడం, పశువుల ఎరువులు వేసుకోవడం, పచ్చిరొట్ట సాగు వంటి పద్ధతులు పాటిస్తున్నారు. మారుమూల ప్రాంతమైన సీతారామపురం మండలంలోని పండ్రంగి, నారాయణప్పపేట, సింగారెడ్డిపల్లి, అయ్యవారిపల్లి, గోనువారిపల్లి, పడమటిరొంపిదొడ్ల, బాలాయపల్లి, చిన్నాగంపల్లి, పోలంగారిపల్లి, నాగరాజుపల్లి, చింతోడు, గుండుపల్లి తదితర గ్రామాల్లో జీవాల మందకాపు కాసేవారు ఎక్కువగా ఉన్నారు. వీరు జిల్లాలోని నలుమూలలకు, ఇతర జిల్లాలకు సైతం జీవాల మందలను తోలుకొని వలసలు వెళుతుంటారు. పొలంలో జీవాలను మేపడం, ఉంచడం ద్వారా భూసారం పెరగడంతోపాటు పెంపకందారులకు ఆదాయ మార్గంగా ఉంటుంది.

తక్కువ ఖర్చుతో..

పగలంతా మేతకు వెళ్లిన గొర్రెలు, మేకల మందలను రాత్రికి రైతు పొలానికి తోలుకొస్తాడు. రాత్రంతా పొలంలో ఉంచుతాడు. ఒక రాత్రి పొలంలో ఉంచడంతో అవి వేసే పేడ (పెంటికల) వలన భూసారం పెరుగుతుంది. ఒక్క రాత్రి రైతు పొలంలో జీవాల మంద ఉంచినందుకు బియ్యం, కూరగాయలు, చింతపండు, పప్పులు వాంటి వాటితో పాటు కొంత మొత్తం నగదు జీవాల పోషకులకు రైతులు ఇస్తారు. ఎకరా పొలంలో నాలుగైదు రాత్రులు మందకాపు కాయడం వల్ల భూమి సారవంతంగా మారుతుంది. పంట సమయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల ఖర్చు సగానికి తగ్గిపోతుంది. అలాగే పురుగుమందులు, రసాయన ఎరువుల అవశేషాల్లేని పంట దిగుబడులు సాధించే అవకాశం కలుగుతుంది.

వేసవి అనుకూలం

గొర్రెలు, మేకల మందలను కాపుకాసేందుకు వేసవి కాలం అనుకూలం. ఖరీఫ్ తర్వాత రబీలో ఆరుతడి పంటలు, వాణిజ్య పంటలు వేసుకుంటారు. పంట కోత తర్వాత మందలు కాపుకాస్తారు. వర్షాలు పడినప్పుడు పొలం దుక్కి చేస్తారు. ఆ సమయంలో గొర్రెలు, మేకల ఎరువులు సేంద్రియ ఎరువుగా మారి భూమిలో కలిసి భూసారం పెరుగుతుంది. మిత్రపురుగులు అభివృద్ధి చెంది మొక్కలకు చీడపీడలను తట్టుకునే శక్తి పెరుగుతుంది. అలాగే మేకలు, గొర్రెల పేడ వలన భూమిలో నీటిని నిలుపుకునే శక్తి పెరిగి పైరు బెట్టను తట్టుకుంటుంది. మొత్తానికి జీవాల మందకాపు భూసారం పెంపుదలకు ఎంతగానో దోహదపడుతోంది.

మా పెద్దల నుంచి..



మేకలు, గొర్రెలు కలిసి మందకాయడం మా పెద్దల నుంచి వస్తోంది. వారి నుంచి నేను కూడా మంద పెంచడం నేర్చుకున్నాను. ప్రతిరోజూ మరో ఇద్దరితో కలిసి జీవాలను మేతకు తీసుకొని వెళతాను. వేసవిలో రైతుల పొలాల్లో మంద కాపు కాయడం వల్ల కొద్దిమొత్తంలో నగదు, బియ్యం, కూరగాయలు వంటివి ఇస్తారు. పొలాల్లో మందకాపు కాయడం వలన భూసారం పెరుగుతుంది.

– వీరయ్య, గొర్రెల యజమాని, సింగారెడ్డిపల్లి

భూసారం పెరుగుదల



పొలంలో గొర్రెలు, మేకలను కాపుకాయడం వల్ల భూసారం పెరుగుతుంది. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గుతుంది. పంట దిగుబడుల్లో వాటి ప్రభావం లేకుండా ఉంటుంది. మిత్రపురుగులు అభివృద్ధి చెంది మొక్కలకు చీడపీడలను తట్టుకునే శక్తి పెరుగుతుంది. ఏటా జీవాలను కాపు కాయడం వల్ల భూమి సారవంతంగా మారుతుంది.

– చెన్నారెడ్డి, ఏఓ, సీతారామపురం

ఆత్మకూరులో ఆనం గెలుపు

ఆత్మకూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి 7,576 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో తొలి రౌండ్ నుంచి 13వ రౌండ్ వరకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన ఆధిక్యతను కొనసాగించారు. 14వ రౌండ్ నుంచి టీడీపీ ఆధిక్యం కొనసాగి చివరి 20వ రౌండ్‌లో కలిపి 7,576 ఓట్లతో ఆనం విజయం సాధించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కె.మధులత చేతులమీదుగా డిక్లరేషన్ ఫాం అందుకున్నారు.

కావలిలో కావ్య విజయం

కావలి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మంగళవారం కౌంటింగ్ ప్రక్రియ జరగగా కావలి ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి దగుమాటి వెంకటకృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) విజయం సాధించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై 30,948 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొత్తమ్మీద టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి 1,06,536 ఓట్లు రాగా.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి 75,588 ఓట్లు వచ్చాయి.

ఉదయగిరిలో కాకర్ల గెలుపు

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మంగళవారం కౌంటింగ్ ప్రక్రియ జరగగా ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ 9,621 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కేవలం 5 శాతం ఓట్ల తేడాతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఓటమి పాలయ్యారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాతీర్పును అందరం గౌరవించాలని పేర్కొన్నారు.

హంసవాహనంపై ఆంజనేయుడు



నెల్లూరు(బృందావనం): సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా హంసవాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. విశేష పుష్పాలంకారంలో కొలువైన ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉభయకర్తలుగా విరుపావరుభుల గిరికృష్ణ, సంయుక్త దంపతులు వ్యవహరించారు. ఈఓ దర్గయ్య, మహేష్ పర్యవేక్షించారు.

నీట్‌లో 'నారాయణ' అత్యుత్తమ ప్రతిభ



నెల్లూరు(అర్బన్): నీట్ ఫలితాల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చూపారని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను హరనాథపురంలోని కళాశాలలో మంగళవారం అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో 720కు 720 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకుతో పాటు 715, 705, 700 ర్యాంకులను ఓపెన్ కేటగిరీలో సాధించారని వివరించారు. నారాయణ మెడికల్ అకాడమీ విద్యార్థి సందీప్ చౌదరి ప్రథమ ర్యాంక్‌ను సాధించారని చెప్పారు. వెంకటసాత్విక్ (106), సౌరభ్‌రెడ్డి (135), ఫణీశ్రీ శశాంక్ (1310), చెంచు ఈశ్వర ప్రసాద్ (1987) ర్యాంకులను సాధించారన్నారు.

ఎడగారులో వరి సాగు మేలు

- పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువ
- ధాన్యానికి మద్దతు ధరలు



రైతులు సిద్ధం చేసిన నారుమడులు

సోమశిల: ఎడగారులో వరిపైరు సాగుకు పెట్టుబడులు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అనంతసాగరం మండల పరిధిలోని పెన్నానది ఆయకట్టు, అనంతసాగరం చెరువు ఆయకట్టులలో ఉన్న అనంతసాగరం, బెడుసుపల్లి, లింగంగుంట, దేవరాయపల్లి, కచిరిదేవరాయపల్లి, వెంగమనాయుడుపల్లి, కొత్తపల్లి, వరికుంటపాడు, ఉప్పలపాడు, మినగల్లు తదితర గ్రామాల్లో ఉన్న పొలాల్లో రైతులు రెండో పంట కోసం నారుమడులు సిద్ధం చేస్తున్నారని మండల వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రెండో పంట వరి సాగు ద్వారా వచ్చిన ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని, ఈ వాతావరణంలో తెగుళ్లు కూడా తక్కువగా వస్తాయని తెలిపారు. దీంతోపాటు రెండుసార్లు సాగు చేసే రైతులు భూమి సారవంతంగా ఉండాలంటే పచ్చిరొట్ట పైర్ల సాగు తప్పనిసరి అని, దీని వల్ల రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గుతాయని అన్నారు. పిల్లిపెసర, జనుములు, జీలగ విత్తనాలు 50 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు రైతుభరోసా కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ధాన్యానికి గిట్టుబాటు ధరలు



రెండో కారు సాగు ద్వారా లభించిన ధాన్యానికి మంచి గిట్టుబాటు ధరలు ఉంటాయి. నీరు అందుబాటులో ఉన్నందున రెండో కారుకు సిద్ధమవుతున్నాం. పంటకు తెగుళ్లు కూడా ఆశించవు. మంచి దిగుబడి వస్తుంది. సాగునీరు ఉంటే రెండో పైరు సాగు చేయడం మంచిది.

– ఉప్పుటూరి మస్తానయ్య, రైతు



డ్రమ్‌సీడర్ వేస్తున్న రైతులు



పొలంలో పచ్చిరొట్టగా వేసిన పిల్లిపెసర

భక్తిశ్రద్ధలతో వసంతోత్సవాలు



స్వామి, అమ్మవార్లకు విశేష పుష్పాలంకారం



తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

నెల్లూరు(బృందావనం): నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో వసంతోత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. ఉభయదేవేరులతో కొలువైన స్వామివారికి విశేష పూజలను అర్చకులు, వేదపండితులు జరిపారు. స్వామివారికి ప్రాకారోత్సవాన్ని రాత్రి నిర్వహించారు. ఉభయకర్తలుగా దివి సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



గ్రంథాలయంలో మహనీయుల చరిత్రలను ల్యాప్‌టాప్‌లో వీక్షిస్తున్న విద్యార్థులు

కొడవలూరు : వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా మండలంలోని యల్లాయపాళెం గ్రంథాలయంలో లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో నీతి కథలు, మహా నేతల వీరగాధలు చదివించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ నెల్లూరు శరణ్య మాట్లాడుతూ క్విజ్ పోటీల వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెంపొందుతుందన్నారు. చిన్ననాటి నుంచే దేశ భక్తి, నైతిక విలువలు పెంపొందించేలా విద్యార్థులకు శిక్షణా శిబిరంలో శిక్షణ ఇస్తామని స్పష్టం చేశారు.

ప్రయోజనకరంగా..

విద్యార్థులకు ప్రయోజనకరంగా వేసవి శిక్షణా శిబిరం దోహద పడుతోందని కొడవలూరు గ్రంథాలయాధికారి కె.రాజేశ్వరి స్పష్టం చేశారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో దేశ నాయకుల చరిత్రలను ల్యాప్‌టాప్‌లో విద్యార్థులకు ప్రదర్శించి చూపడంతో పాటు తెలుగు, ఆంగ్ల కఠిన పదాలను సాధన చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థుల్లో అన్ని రంగాలపై నైపుణ్యం పెంపొందుతుందన్నారు. చిత్రాల రూపంలో చూస్తూ వినడం వల్ల ఎక్కువ కాలం గుర్తుండిపోతుందని వివరించారు.

క్రీడాకారులకు పౌష్టికాహార పంపిణీ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరాజు మాట్లాడారు. డాక్టర్ అంకిరెడ్డి సౌజన్యంతో వీటిని అందజేశామని తెలిపారు. అసోసియేషన్ నిర్వాహకులు నరేంద్రరెడ్డి, జయదేవ్, రాఘవేంద్రశెట్టి, రవిచంద్ర, గోపీనాథ్, గఫార్, సుబ్బరామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, బలరామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలసుబ్రహ్మణ్యం జయంతి



బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి నివాళులు

నెల్లూరు(బృందావనం): సినీ నేపథ్య గాయకుడు, పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని చేతన సంగీత, సాహిత్య, సాంస్కృతిక వేదిక కార్యదర్శి యజ్ఞావరపుల శేషగిరీశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆదిత్యనగర్‌లోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేషగిరీశం మాట్లాడారు. బాలసుబ్రహ్మణ్యం తన మధురగానంతో సంగీత, సాహిత్యాభిమానుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సుబ్రహ్మణ్యం, విశ్వనాథం, గట్టుపల్లి ఆదిశేషు, సుబ్బరాయుడు, దివ్యపావని, పద్మావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అశ్వవాహనంపై కోదండరాముడు



అశ్వవాహనంపై సీతా సమేత కోదండరామస్వామి

సంగం: హనుమాన్ జన్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సంగం మండలంలోని శ్రీరామచంద్రాపురంలో సీతా సమేత కోదండ రామస్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై కొలువుదీర్చి విశేషంగా అలంకరించారు. గ్రామోత్సవంలో స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు.

చందనాలంకారంలో ఆంజనేయుడు



ముత్తుకూరు : ముత్తుకూరు మండల కేంద్రంలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వాయు పుత్రుడు చందన అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చాడు. విద్యుద్దీపాల తోరణాలతో దేదీప్యమానంగా అలంకరించిన ఆలయంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పరాంకుశం శ్రీనివాసాచార్యులు–కృష్ణవేణి దంపతులు ఉభయకర్తగా వ్యవహరించారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు



విశేషాలంకరణలో ఆంజనేయస్వామి

పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి అర్చకులు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ గావించారు.

కసుమూరులో ట్రాఫిక్ సమస్యలు



రోడ్డుపైనే అడ్డంగా నిలిపిన ఆటోలు

వెంకటాచలం : మండలంలోని కసుమూరు గ్రామంలో ట్రాఫిక్ సమస్యతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన మస్తాన్‌వలీ దర్గా కసుమూరులో ఉంది. దర్గాకు వెళ్లే ద్వారం వద్ద ఆటోలు రోడ్డుపైనే అడ్డంగా నిలుపుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఆటో నిర్వాహకులు ఎక్కువ సేపు రోడ్డుపైనే నిలిపి ప్రయాణికులను ఆటో ఎక్కించుకునేందుకు వేచి ఉంటున్నారు. దీనివల్ల ట్రాఫిక్ నిలిచిపోయి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలువురు ప్రయాణికులు రోడ్డుపైనే ఆటోలు అడ్డంగా నిలిపితే ఎలా అని ప్రశ్నిస్తుండగా ఆటో డ్రైవర్లు గొడవలకు దిగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని కసుమూరు దర్గా వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా పరిష్కరించాలని కోరుతున్నారు.

భూసారం పెంచేలా అడుగులు

మందకాపునకు వేసవి అనుకూలం

- మేకలు, గొర్రెల ఎరువులే భూమికి బలం
- జీవాల పోషకులకు జీవనాధారం



రైతు పొలంలో గొర్రెలు, మేకల మంద

సీతారామపురం: మోతాదుకు మించి రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగంతో భూసారం తగ్గిపోతోంది. ఇలాంటి చర్యలు భవిష్యత్ తరాలకు ప్రతికూలంగా మారుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆ శాఖ అధికారులు పలు సందర్భాల్లో రైతులకు అవగాహన కల్పిస్తూ వస్తున్నారు. దీంతో రైతుల ఆలోచనా విధానంలో మార్పు వస్తోంది. పాత పద్ధతుల్లోనే భూసారం పెంచేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందులో ప్రధానమైనవి గొర్రెలు, మేకలను పొలాల్లో మేపడం, చెరువు పూడిక మట్టిని పొలాల్లో తోలడం , పశువుల ఎరువులు వేసుకోవడం, పచ్చిరొట్ట సాగు వంటి పద్ధతులు పాటిస్తున్నారు. మారుమూల ప్రాంతమైన సీతారామపురం మండలంలోని పంద్రంగి, నారాయణప్పపేట, సింగారెడ్డిపల్లి, అయ్యవారిపల్లి, గోనువారిపల్లి, పడమటిరొంపిదొడ్ల, బాలాయపల్లి, చిన్నాగంపల్లి, పోలంగారిపల్లి, నాగరాజుపల్లి, చింతోడు, గుండుపల్లి తదితర గ్రామాల్లో జీవాల మందకాపు కాసేవారు ఎక్కువగా ఉన్నారు. వీరు జిల్లాలోని నలుమూలలకు, ఇతర జిల్లాలకు సైతం జీవాల మందలను తోలుకొని వలసలు వెళుతుంటారు. పొలంలో జీవాలను మేపడం, ఉంచడం ద్వారా భూసారం పెరగడంతోపాటు పెంపకందారులకు ఆదాయ మార్గంగా ఉంటుంది.

తక్కువ ఖర్చుతో..

పగలంతా మేతకు వెళ్లిన గొర్రెలు, మేకల మందలను రాత్రికి రైతు పొలానికి తోలుకొస్తాడు. రాత్రంతా పొలంలో ఉంచుతాడు. ఒక రాత్రి పొలంలో ఉంచడంతో అవి వేసే పేడ (పెంటికల) వలన భూసారం పెరుగుతుంది. ఒక్క రాత్రి రైతు పొలంలో జీవాల మంద ఉంచినందుకు బియ్యం, కూరగాయలు, చింతపండు, పప్పులు వాంటి వాటితో పాటు కొంత మొత్తం నగదు జీవాల పోషకులకు రైతులు ఇస్తారు. ఎకరా పొలంలో నాలుగైదు రాత్రులు మందకాపు కాయడం వల్ల భూమి సారవంతంగా మారుతుంది. పంట సమయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల ఖర్చు సగానికి తగ్గిపోతుంది. అలాగే పురుగుమందులు, రసాయన ఎరువుల అవశేషాల్లేని పంట దిగుబడులు సాధించే అవకాశం కలుగుతుంది.

వేసవి అనుకూలం

గొర్రెలు, మేకల మందలను కాపుకాసేందుకు వేసవి కాలం అనుకూలం. ఖరీఫ్ తర్వాత రబీలో ఆరుతడి పంటలు, వాణిజ్య పంటలు వేసుకుంటారు. పంట కోత తర్వాత మందలు కాపుకాస్తారు. వర్షాలు పడినప్పుడు పొలం దుక్కి చేస్తారు. ఆ సమయంలో గొర్రెలు, మేకల ఎరువులు సేంద్రియ ఎరువుగా మారి భూమిలో కలిసి భూసారం పెరుగుతుంది. మిత్రపురుగులు అభివృద్ధి చెంది మొక్కలకు చీడపీడలను తట్టుకునే శక్తి పెరుగుతుంది. అలాగే మేకలు, గొర్రెల పేడ వలన భూమిలో నీటిని నిలుపుకునే శక్తి పెరిగి పైరు బెట్టను తట్టుకుంటుంది. మొత్తానికి జీవాల మందకాపు భూసారం పెంపుదలకు ఎంతగానో దోహదపడుతోంది.

మా పెద్దల నుంచి..



మేకలు, గొర్రెలు కలిసి మందకాయడం మా పెద్దల నుంచి వస్తోంది. వారి నుంచి నేను కూడా మంద పెంచడం నేర్చుకున్నాను. ప్రతిరోజూ మరో ఇద్దరితో కలిసి జీవాలను మేతకు తీసుకొని వెళతాను. వేసవిలో రైతుల పొలాల్లో మంద కాపు కాయడం వల్ల కొద్దిమొత్తంలో నగదు, బియ్యం, కూరగాయలు వంటివి ఇస్తారు. పొలాల్లో మందకాపు కాయడం వలన భూసారం పెరుగుతుంది.

– వీరయ్య, గొర్రెల యజమాని, సింగారెడ్డిపల్లి

భూసారం పెరుగుదల



పొలంలో గొర్రెలు, మేకలను కాపుకాయడం వల్ల భూసారం పెరుగుతుంది. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గుతుంది. పంట దిగుబడుల్లో వాటి ప్రభావం లేకుండా ఉంటుంది. మిత్రపురుగులు అభివృద్ధి చెంది మొక్కలకు చీడపీడలను తట్టుకునే శక్తి పెరుగుతుంది. ఏటా జీవాలను కాపు కాయడం వల్ల భూమి సారవంతంగా మారుతుంది.

– చెన్నారెడ్డి, ఏఓ, సీతారామపురం

ఆత్మకూరులో ఆనం గెలుపు

ఆత్మకూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి 7,576 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో తొలి రౌండ్ నుంచి 13వ రౌండ్ వరకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన ఆధిక్యతను కొనసాగించారు. 14వ రౌండ్ నుంచి టీడీపీ ఆధిక్యం కొనసాగి చివరి 20వ రౌండ్‌లో కలిపి 7,576 ఓట్లతో ఆనం విజయం సాధించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కె.మధులత చేతులమీదుగా డిక్లరేషన్ ఫాం అందుకున్నారు.

కావలిలో కావ్య విజయం

కావలి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మంగళవారం కౌంటింగ్ ప్రక్రియ జరగగా కావలి ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి దగుమాటి వెంకటకృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) విజయం సాధించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై 30,948 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొత్తమ్మీద టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి 1,06,536 ఓట్లు రాగా.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి 75,588 ఓట్లు వచ్చాయి.

ఉదయగిరిలో కాకర్ల గెలుపు

ఉదయగిరి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మంగళవారం కౌంటింగ్ ప్రక్రియ జరగగా ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ 9,621 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కేవలం 5 శాతం ఓట్ల తేడాతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఓటమి పాలయ్యారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాతీర్పును అందరం గౌరవించాలని పేర్కొన్నారు.

హంసవాహనంపై ఆంజనేయుడు



నెల్లూరు(బృందావనం): సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా హంసవాహనంపై స్వామివారు దర్శనమిచ్చారు. విశేష పుష్పాలంకారంలో కొలువైన ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉభయకర్తలుగా విరుపావర్జుల గిరికృష్ణ, సంయుక్త దంపతులు వ్యవహరించారు. ఈఓ దర్గయ్య, మహేష్ పర్యవేక్షించారు.

నీట్‌లో 'నారాయణ' అత్యుత్తమ ప్రతిభ



నెల్లూరు(అర్బన్): నీట్ ఫలితాల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చూపారని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను హరనాథపురంలోని కళాశాలలో మంగళవారం అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయిలో 720కు 720 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకుతో పాటు 715, 705, 700 ర్యాంకులను ఓపెన్ కేటగిరీలో సాధించారని వివరించారు. నారాయణ మెడికల్ అకాడమీ విద్యార్థి సందీప్ చౌదరి ప్రథమ ర్యాంక్‌ను సాధించారని చెప్పారు. వెంకటసాత్విక్ (106), సౌరభ్‌రెడ్డి (135), ఫణిశ్రీ శశాంక్ (1310), చెంచు ఈశ్వర ప్రసాద్ (1987) ర్యాంకులను సాధించారన్నారు.

ఎడగారులో వరి సాగు మేలు

- పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువ
- ధాన్యానికి మద్దతు ధరలు



రైతులు సిద్ధం చేసిన నారుమడులు

సోమశిల: ఎడగారులో వరిపైరు సాగుకు పెట్టుబడులు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అనంతసాగరం మండల పరిధిలోని పెన్నానది ఆయకట్టు, అనంతసాగరం చెరువు ఆయకట్టులలో ఉన్న అనంతసాగరం, బెడుసుపల్లి, లింగంగుంట, దేవరాయపల్లి, కదిరిదేవరాయపల్లి, వెంగమనాయుడుపల్లి, కొత్తపల్లి, వరికుంటపాడు, ఉప్పలపాడు, మినగల్లు తదితర గ్రామాల్లో ఉన్న పొలాల్లో రైతులు రెండో పంట కోసం నారుమడులు సిద్ధం చేస్తున్నారని మండల వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రెండో పంట వరిసాగు ద్వారా వచ్చిన ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని, ఈ వాతావరణంలో తెగుళ్లు కూడా తక్కువగా వస్తాయని తెలిపారు. దీంతోపాటు రెండుసార్లు సాగు చేసే రైతులు భూమి సారవంతంగా ఉండాలంటే పచ్చిరొట్ట పైర్ల సాగు తప్పనిసరి అని, దీని వల్ల రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గుతాయని అన్నారు. పిల్లిపెసర, జనుములు, జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు రైతుభరోసా కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ధాన్యానికి గిట్టుబాటు ధరలు



రెండో కారు సాగు ద్వారా లభించిన ధాన్యానికి మంచి గిట్టుబాటు ధరలు ఉంటాయి. నీరు అందుబాటులో ఉన్నందున రెండో కారుకు సిద్ధమవుతున్నాం. పంటకు తెగుళ్లు కూడా ఆశించవు. మంచి దిగుబడి వస్తుంది. సాగునీరు ఉంటే రెండో పైరు సాగు చేయడం మంచిది.

– ఉప్పుటూరి మస్తానయ్య, రైతు



డ్రంసీడ్ వేస్తున్న రైతులు



పొలంలో పచ్చిరొట్టగా వేసిన పిల్లిపెసర

భక్తిశ్రద్ధలతో వసంతోత్సవాలు



స్వామి, అమ్మవార్లకు విశేష పుష్పాలంకారం



తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

నెల్లూరు(బృందావనం): నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో వసంతోత్సవాలను వేడుకగా నిర్వహిస్తున్నారు. ఉభయదేవేరులతో కొలువైన స్వామివారికి విశేష పూజలను అర్చకులు, వేదపండితులు జరిపారు. స్వామివారికి ప్రాకారోత్సవాన్ని రాత్రి నిర్వహించారు. ఉభయకర్తలుగా దివి సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



గంథాలయంలో మహనీయుల చరిత్రలను ల్యాప్‌టాప్‌లో వీక్షిస్తున్న విద్యార్థులు

కొడవలూరు : వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా మండలంలోని యల్లాయపాళెం గ్రంథాలయంలో లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో నీతి కథలు, మహా నేతల వీరగాథలు చదివించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ నెల్లూరు శరణ్య మాట్లాడుతూ క్విజ్ పోటీల వల్ల విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెంపొందుతుందన్నారు. చిన్ననాటి నుంచే దేశ భక్తి, నైతిక విలువలు పెంపొందించేలా విద్యార్థులకు శిక్షణా శిబిరంలో శిక్షణ ఇస్తామని స్పష్టం చేశారు.

ప్రయోజనకరంగా..

విద్యార్థులకు ప్రయోజనకరంగా వేసవి శిక్షణా శిబిరం దోహద పడుతోందని కొడవలూరు గ్రంథాలయాధికారి కె.రాజేశ్వరి స్పష్టం చేశారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో దేశ నాయకుల చరిత్రలను ల్యాప్‌టాప్‌లో విద్యార్థులకు ప్రదర్శించి చూపడంతో పాటు తెలుగు, ఆంగ్ల కఠిన పదాలను సాధన చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థుల్లో అన్ని రంగాలపై నైపుణ్యం పెంపొందుతుందన్నారు. చిత్రాల రూపంలో చూస్తూ వినడం వల్ల ఎక్కువ కాలం గుర్తుండిపోతుందని వివరించారు.

క్రీడాకారులకు పౌష్టికాహార పంపిణీ



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బరాజు మాట్లాడారు. డాక్టర్ అంకిరెడ్డి సౌజన్యంతో వీటిని అందజేశామని తెలిపారు. అసోసియేషన్ నిర్వాహకులు నరేంద్రరెడ్డి, జయదేవ్, రాఘవేంద్రశెట్టి, రవిచంద్ర, గోపీనాథ్, గఫార్, సుబ్బరామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, బలరామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలసుబ్రహ్మణ్యం జయంతి



బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి నివాళులు

నెల్లూరు(బృందావనం): సినీ నేపథ్య గాయకుడు, పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని చేతన సంగీత, సాహిత్య, సాంస్కృతిక వేదిక కార్యదర్శి యజ్ఞావఝుల శేషగిరీశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఆదిత్యనగర్‌లోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేషగిరీశం మాట్లాడారు. బాలసుబ్రహ్మణ్యం తన మధురగానంతో సంగీత, సాహిత్యాభిమానుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సుబ్రహ్మణ్యం, విశ్వనాథం, గట్టుపల్లి ఆదిశేషు, సుబ్బరాయుడు, దివ్యపావని, పద్మావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.